# సూర్య

చిత్తూరు | తిరుపతి

గురువారం | 25 ఏప్రిల్ 2024 | పేజీలు 8


## 26న ఉప రాష్ట్రపతి, ఏపీ గవర్నర్ తిరుపతి రాక

- జిల్లాలో రెండురోజుల పర్యటన
- బందోబస్తు పక్కాగా నిర్వహణ
- కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్
- ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్ష



**తిరుపతి మేజర్ న్యూస్ :** ఈనెల 26న భారత ఉప రాష్ట్రపతి జగ్దీప్ దన్కర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆం.ప్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా రానున్నారని, పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని అధికారుల సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్‌తో కలిసి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలోఎస్పీ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతి తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఈ నెల ఏప్రిల్ 26న

మిగతా 2లో

### కుప్పంలో నామినేషన్ వేసిన...

## వైకాపా అభ్యర్థి భరత్

- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ ఎన్ రెడ్డప్ప హాజరు
- ర్యాలీగా భారీ జన సందోహం మధ్య ఎమ్మెల్సీ భరత్ హాజరు
- నామినేషన్ ప్రక్రియకు పోటెత్తిన వైసీపీ శ్రేణులు

**కుప్పం, శాంతిపురం మేజర్‌న్యూస్:** కుప్పంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ కేఆర్జే భరత్ తన నామినేషన్ బుధవారం దాఖలు చేశారు. భారీ జన సందోహం మధ్య కోలాహాలంగా, ర్యాలీగా బయలుదేరిన ఆ పార్టీ నేతలు మధ్యాహ్నం రెండు గంటలకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి జనసునామీని తలపించేలా కార్యకర్తలు నేతలు బస్సులలో వాహనాలలో కుప్పంకు చేరుకున్నారు. ఎమ్మెల్సీ కెఆర్జె భరత్ నామినేషన్ ప్రక్రియలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు ఇతర నేతలు తోడురాగా తన కుటుంబ సభ్యులతో కలిసి భరత్ నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం భరత్ మీడియాతో మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ నామినేషన్ ప్రక్రియను



మిగతా 2లో

## ఆ పుత్రుడి ఆస్తులు రహస్యం ఏంటి.?

- తండ్రి పదవులతోనే కొడుక్కి ఆస్తులు కూడబెట్టారా..!
- మా ఆరోపణలే ఎన్నికల అఫిడవిట్‌లో నిజమయ్యాయి..
- ఇప్పుడైన నిజాలు బయట పెట్టండి
- అభినయ్ తండ్రి భూమనకు సవాల్
- ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



ఎస్‌కేడి నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే భూమన పుత్రుడు అభినయ్ ఆస్తులు రహస్యమేంటో ప్రజలకు చెప్పాలని, పదవులు అడ్డం పెట్టుకొని ఆస్తులు కూడా పెట్టారని, తాము చేసిన ఆరోపణలు ఎన్నికల అఫిడవిట్ లో నిజమయ్యాయని తెలుగుదేశం, బిజేపి బలపరుస్తున్న (ఎన్డీఏ) జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రచారంలో భాగంగా తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌కేడి నగర్‌లో మోహన్ అతని బంధువులు, స్నేహితులు 30 మంది జనసేన పార్టీ లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆరణి శ్రీనివాసులు ఆహ్వానించారు. సాయంత్రం 27, 32 డివిజన్ లలో ఎన్నికల ప్రచారం జరిగింది. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు ప్రజలను అభ్యర్థించారు. అలాగే సాయంత్రం 27, 32 డివిజన్ లలో ఎన్నికల ప్రచారని నిర్వహించి జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రావెల్స్ ఆఫీసులో జిరాక్స్ షాపు నిర్వహించిన కరుణాకర్ రెడ్డి 2005లో తుడా, 2007లో టిటిడి చైర్మన్ గా అభినయ్ రెడ్డికి 21ఆస్తులను కొనుగోలు చేసే పరిస్థితి ఎలా వచ్చిందనే రహస్యం ప్రజలకు చెబితే బాగుంటుందన్నారు. 2011లో ఎమ్మెల్యేగా కరుణాకర్ రెడ్డి గెలిచిన వెంటనే పద్మావతిపురంలో నాలుగుచోట్ల ఆస్తులు కూడబెట్టడంతోపాటు హైదరాబాద్ లో ఆస్థులు అభినయ్ రెడ్డి కొనుగోలు ఎలా చేశారో ప్రజలకు సమాధనం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2005లో అభినయ్‌రెడ్డి 16ఏళ్ళ వయస్సులో

మిగతా 2

## సూర్య కథనాలకు స్పందన...

## పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

- 850 డాక్యుమెంట్లలో అవకతవకలు జరిగినట్లు బహిర్గతం..
- కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులకు అనుమతి లేదు..
- సబ్ రిజిస్ట్రార్‌ను తీవ్రంగా మందలించిన జిల్లా రిజిస్ట్రార్

**పాకాల మేజర్‌న్యూస్ :** పాకాల సబ్ రిజిస్టర్ స్టాంపులు కార్యాలయం అధికార సిబ్బంది పాల్పడుతున్న అవినీతి అక్రమాలపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించింది. గ్రామకంఠాలు, దేవాదాయ శాఖ భూములు, పలు రకాల డాక్యుమెంట్లలో అవకతవకలకు పాల్పడుతున్న వ్యవహారాన్ని బట్టబయలు చేసింది. దీంతో ఎట్టికేలకు స్పందించిన జిల్లా రిజిస్ట్రార్ ఆదేశించడంతో పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అధికారులు తనిఖీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేసిన గ్రామ కంఠాలు, దేవాదాయ శాఖ భూములు తదితర అవకతవకలు జరిగిన నేపథ్యంలో దస్తావేజులను క్షుణ్ణంగా పరిశీలించారు. 850 రకాల డాక్యుమెంట్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పరిశీలనలో వెలుగు చూసినట్లు తెలిసింది. దీంతో సబ్ రిజిస్ట్రార్ ను జిల్లా కార్యాలయానికి పిలిపించి తీవ్రంగా మందలించినట్లు కార్యాలయ సిబ్బంది బాహాటంగా చెబుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులకు అనుమతి లేదని, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా

మిగతా 2లో









## చంద్రగిరిలో తీవ్ర ఉత్కంఠ..

- నేడు టీడీపీ, వైకాపా అభ్యర్థుల నామినేషన్...
- కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్న పోలీసులు...

**చంద్రగిరి మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో సమస్యాత్మకమైన నియోజకవర్గం చంద్రగిరి. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా ఉన్నాయి. నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఇరుపార్టీల అభ్యర్థుల నామినేషన్ ఒకేరోజు కావడంతో చంద్రగిరిలో ఉత్కంఠత నెలకొంది. ఏమి జరిగిందో ఏమో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే పోలీసులు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటులు చేస్తున్నామని తెలుపుతున్నారు.
చంద్రగిరి నియోజకవర్గంలోని అతి సమస్యాత్మకమైనది. అతిపెద్ద నియోజకవర్గం. 2019 ఎన్నికల్లో రామచంద్రపురం మండలంలోని పలు గ్రామాల్లో రీ పోలింగ్ జరిగిన విషయం తెల్సిందే. రెండు రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు నామినేషన్లను గురువారం సమర్పించనన్నారు. దీంతో చంద్రగిరి నియోజకవర్గం లో సమస్యలు వచ్చి అవకాశం ఉంది. ముందుగా ఇరు పార్టీల నాయకులు

మిగతా 4

### అధికారంలోకి వచ్చిన వెంటనే

## మెగా డీఎస్సీ

- బాబు ప్రకటనపై తెలుగు యువత వర్షం థాంక్యూ సీబీఎన్ అంటూ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీపై అని బాబు ప్రకటించడం ఆనందదాయకమని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు అన్నారు. మెగా డీఎస్సీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం ఎయిర్ బైపాస్ రోడ్డులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగు యువత

మిగతా 2లో



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తెలుగు యువత, రవి నాయుడు

# వైభవంగా అర్జున తపస్సు


తపస్ మానును అధిరోహిస్తున్న అర్జున వేషధారుడు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ మొరవ ద్రౌపతి సమేత ధర్మరాజుల మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్జునతపస్సు వైభవంగా జరిగింది. అర్జున వేషణదారుడు తపస్మానును అధిరోహించి పాటలు పాడుతూ భక్తులను ఆలరింపజేశారు. భక్తులు ఒరపడడంతో భక్తులపై అర్జునుడు విభూది పండ్లను, పూలను, పండ్లను భక్తుల పైకి విడిచారు. భక్తులు తమ కోరికలు నెరవేరనున్నట్లు భావించి అమ్మ వారిని దర్శించుకున్నారు. అర్జునతవసును తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. కార్యనిర్వాహకులు ఏర్పాటులను పర్యవేక్షించారు

# తిరుపతిలో జనసేనకు భారీ షాక్


వైసీపీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే భూమన

**తిరుపతి మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తిరుపతిలో జనసేన పార్టీకి భారీ షాక్ తగిలింది. స్థానిక 36వ డివిజన్ కు చెందిన జనసేనకు చెందిన చిన్నబ్బరెడ్డి, పీ జీవమణి, పీ జీవముని, వెంకటేష్, చంద్ర, మణీ, అంబేద్కర్, శంకర్, నారాయణ, సాయి, పళణి, కళ్యాణ్, అర్జున్‌రెడ్డి, శీన, విజయ, శెల్వ మూకుమ్మడిగా రాజీనామాలు చేసి ద్వారకనాథ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం అనంత వీధిలో ఎమ్మెల్యే భూమన సమీక్షంలో జనసేన పార్టీ వీడిన నాయకులకు వైసిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి ప్రదాత వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కు రామన్న ఎన్నికల్లో అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

# ఘనంగా ఎంపిపి స్కూల్ వార్షికోత్సవం


విద్యార్థులు గ్రాడ్యుషన్ కోటు వేసి, సర్టిపికెట్లు అందజేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని నాగూరు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపి స్కూల్) వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రయివేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులు గ్రాడ్యుషన్ కోటు వేసి, సర్టిపికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా వార్షికోత్సవాన్ని నిర్వహించిన ఆ స్కూల్ ఉపాధ్యాయులను గ్రామస్తులు అబినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.దేవరాజులురెడ్డి, గురప్పనాయుడు, ఉపాధ్యాయులు, వి.రాజేశ్వరి ఎం.రాజేశ్వరి, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ఎన్డీఏ తోనే సాధ్యం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** భారత దేశం అభివృద్ధి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం గూడూరు ఒకటో పట్టణంలోని సాదుపేట, తూర్పు వీధి, ధూర్జటి నగర్, పూలతోట గిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాల కృష్ణమనాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ ప్రధానిగా చేసుకునేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా తిరుపతి ఎంపీగా బిజెపి తరపున పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాదరావు, గూడూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పాశం సునీల్ కుమార్ లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో , ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, బిజెపి యువ నాయకుడు మధిర సునీల్ కుమార్. నగర ఓబీసీ అధ్యక్షులు కటకాలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తరపున మరో నామినేషన్ దాఖలు.



**కుప్పం,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తరపున బుధవారం మరో నామినేషన్ దాఖలైంది. ఐదు రోజుల క్రితం చంద్రబాబు తరపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేయగా బుధవారం టిడిపి కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు జాకీ అహ్మద్, రామకుప్పం టిడిపి నేత చాంద్‌బాషా మూడవ సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి శ్రీనివాసులకు అందజేశారు.

# 26న ఉప రాష్ట్రపతి, ఏపీ గవర్నర్ తిరుపతి రాక

(మొదటి పేజీ తరువాయి...)

ఉదయం 10.30గం. కు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 10.35 గం.లకు రోడ్డు మార్గాన తిరుమలకు 11:25 గంటలకు చేరుకుని శ్రీవారి దర్శనానంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుమల నుండి బయలుదేరి 1.00 గంటకు నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ చేరుకుని మూడవ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మధ్యాహ్నం 2:30కు తిరుపతి విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. భారత ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఈనెల ఏప్రిల్ 25 సాయంత్రం 4:40 గం.కు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుని, రాత్రి తిరుపతిలో బస చేయనున్నారని, మరుసటి దినం ఏప్రిల్ 26 న గౌరవ ఉపరాష్ట్రపతి గారిని రేణిగుంట విమానాశ్రయం నందు సాదర స్వాగతం పలికి 11.10 గం.లకు బర్డ్ హాస్పిటల్, శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ లను సందర్శిస్తారని, అనంతరం భారత ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికిన అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ తదితరాల ఏర్పాటు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదు అని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఏఎస్పీలు కులశేఖర్, రుయా ఆస్పత్రి అధికారులు, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డిఈఓ శేఖర్, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ పుత్రుడి ఆస్తులు రహస్యం ఏంటి.?

(మొదటి పేజీ తరువాయి...)

కోట్ల రూపాయల ఆస్తులు కొనడం వింతల్లో వింత తప్ప మరొకటి కాదని విమర్శించారు. అభినయ్ రెడ్డి ఆస్తులు కొనడం వెనుక తండ్రి భూమన కరుణాకర్ రెడ్డి పదవిని అడ్డం పెట్టుకుని దోచుకున్న డబ్బుతో ఆస్తులు సంపాదించాడని ఆయన ఆరోపించారు. గత ఐదేళ్ళలో టిటిడి బోర్డ్ ఎక్స్ అఫిషియో మెంబర్‌గా, చైర్మన్‌గా కరుణాకర్ రెడ్డి ఉంటూ తన కొడుకు అభినయ్ రెడ్డి స్థలంకు సమీపంలో తిరుపతికి 22 కిలోమీటర్ల దూరంలో టిటిడి ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు కేటాయించారని ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. తండ్రి, కొడుకుల భాగోతం భయటపడగానే ఎన్డీఏ కూటమి టిటిడి ఉద్యోగుల సంక్షేమాన్ని అడ్డుకుంటున్నాయని అసత్య ఆరోపణలు కరుణాకర్ రెడ్డి చేస్తున్నారని ఆయన విమర్శించారు. 16ఏళ్ళకే తండ్రి పదవిని అడ్డంపెట్టుకుని కోట్ల ఆస్తులు సంపాదించిన అభినయ్ రెడ్డిని ప్రస్తుత ఎన్నికల్లో ఓడించి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్సీ మునికృష్ణ. జేబి శ్రీనివాస్, ఈజీ హేమంత్ యాదవ్, గెంజి సుధాకర్ రెడ్డి, కంకణాల రజినీకాంత్ నాయుడు, బీసీ నాయకులు మురళి, అన్నా రామచంద్రయ్య, మునిరామయ్య, భారతి, పవన్, నాగప్రతాప్, మునిరాజా, దేవ, ఢిల్లీ బాబు, చినబాబు, జనసేన పార్టీ నాయకులు హరి ప్రసాద్, కిరణ్ రాయల్, బండ్ల లక్షీపతిరాయల్, సామంచి శ్రీనివాసులు, మహబూబ్ బాషా, బబ్బులు, జలపోతు చంద్ర రెడ్డి, ఎస్కేడి నగర్ విజయ్, శంకర, పాల్గొన్నారు.


వైసిపి నాయకులు మోహన్ కు పార్టీ కండువ వేసి ఆహ్వానిస్తున్న ఆరణి శ్రీనివాసులు



# వైకాపా అభ్యర్థి భరత్

(మొదటి పేజీ తరువాయి...)

విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కుప్పం నియోజకవర్గ ప్రజలకు అభిమానులు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తాము వేరే రాష్ట్రాల నుంచి జనసందోహాన్ని తీసుకొచ్చి నామినేషన్ వేసామని పుకార్లు సృష్టిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. పక్క రాష్ట్రాల నుంచి తాము ఒక్క వ్యక్తినైనా తీసుకుని వచ్చి ఉంటే నిరూపించాలని అలా నిరూపిస్తే తాను వెంటనే తన నామినేషన్ ను విత్ డ్రా చేసుకుంటానని స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో రెస్కో చైర్మన్ జీఎస్ సెంథిల్ కుమార్, మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ డి సుధీర్ ఏఎంసీ చైర్మన్ ఏఎస్ విద్యాసాగర్ కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల ప్రజాప్రతినిధులు, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆ పార్టీ అనుబంధ వర్గాల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి...)

నేతలు, విద్యార్థులు థాంక్యూ చంద్రబాబు అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిందే మొదటి సంతకం మెగా డీఎస్సీని విడుదల చేస్తామని చంద్రబాబు ప్రకటనపై రాష్ట్రంలోని విద్యార్థులు హర్ష వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రకటనను లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు స్వాగతిస్తున్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలివ్వడమంటే ఆషామాషీ కాదు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల్లో కల్పిస్తామని చంద్రబాబు యువతకు హామీ ఇచ్చారు. జాబు రావాలంటే బాబు రావాల్సిందే, చంద్రబాబు ఒక్కరే నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపగలరన్నారు. యువతను నమ్మించి గొంతుకోసిన జగన్ గద్ద దింపడం తథ్యమని జోస్యం చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 14 సంవత్సరాల్లో 18 డీఎస్సీలో పెట్టారని, జగన్ నమ్మి మోసపోయిన యువతకు చంద్రబాబు ప్రకటించిన మెగా డీఎస్సీతో ఆశలు చిగురించాయన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయికతో ఈసారి ముఖ్యమంత్రిగా బాబు వస్తారని, కూటమి అధికారంలోకి రావడం కచ్చితంగా రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి వివేక్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోటవాసు, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, ప్రధాన కార్యదర్శి రఫీ, శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్ బాబి, సంతోష్ రాయల్, లోకేష్, గోపి, గణేష్, శివ, డీఎస్సీ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ ప్రసాద్ పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్య కథనాలకు స్పందన...

## పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి...)

విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రిజిస్ట్రార్ సబ్ రిజిస్ట్రార్ ను హెచ్చరించినట్లు తెలిసింది. గతంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించి అవినీతి అక్రమాలకు పాల్పడి విధుల నుండి తొలగించబడిన కోదండ రామయ్య ప్రస్తుతం పాకాల సబ్ రిజిస్టర్ స్టాంపులు శాఖ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న ఎంఎస్ లక్ష్మీనారాయణ అత్యంత సన్నిహితుడు కావడం గమనార్హం. కోదండ రామయ్య ఆధ్వర్యంలో ఆయన సలహాలు సూచనల మేరకు ప్రస్తుతం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఉదాహరణకు 2024 మార్చి 14వ తేదీన పూతలపట్టు మండలం తేనేపల్లి రెవెన్యూ గ్రామ లెక్కల దాఖలాల్లో 35 సర్వే నంబర్లో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ భూమిని సుమారు రెండు లక్షల రూపాయలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసినట్లు కార్యాలయ సిబ్బంది బహిరంగంగా చెబుతున్నారు. తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ ఈ వారంలో పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయంలో డాక్యుమెంట్లు పరిశీలించడానికి స్వయంగా వస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా వెలుగు చూసిన అవినీతి అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మహత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి పంచాయితీ రాజ్ వ్యవస్థ గురించి పి ఐజాక్ ప్రవీణ్ మాట్లాడటం జరిగింది. సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారత దేశంలో ప్రతి ఏట నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంకోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహిస్తారు. 73వ రాజ్యాంగ సవరణ, బిల్లును పివి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1991లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇది 1992లో ఆమోదం పొందింది. రాష్ట్ర జాబితాలోని అంశాలకు సంబంధించిన బిల్లు కనుక దీన్ని 50 శాతం కన్నా తక్కువ కాకుండా రాష్ట్ర శాసనసభలు ఆమోదించాలి. ఈ బిల్లుకు 17 రాష్ట్రాలు ఆమోదం తెలిపాయి. నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్‌శర్మ ఈ బిల్లుపై 1993 ఏప్రిల్ 20న సంతకం చేశారు. ఇది 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు. IXవ భాగంలో (16అధికరణలు) 243, 243 ఏ నుంచి 243 ఓ వరకు పంచాయతీ నిర్మాణానికి సంబంధించిన వివరణను పొందుపర్చారు. 11వ షెడ్యూల్‌లో పంచాయతీలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా చేర్చారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి వి. తరుణాక్ష రెడ్డి. మండల సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పట్టణంలో టీడీపీ ప్రచారం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పట్టణం 19,27వ వార్డులో ఎన్నికల ప్రచారంను శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వైకాపాని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లును ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్ర బాబు ఇవ్వడం జరిగింది. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,గదిపాకుల గోపినాథ్, రామకృష్ణ యాదవ్, మధు, కృష్ణ, ఖాద్దరు, అనిత, జనసేన నాయకులు సాయి, చక్రధర్, కుమార్, మహేష్, బీజేపీ నాయకులు అమర్నాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పివిఆర్ గ్రూప్ చే అడ్వాన్స్ పన్నులు చెల్లింపు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని పి.వి.ఆర్ గ్రూప్ అధినేతలు పురపాలక సంఘానికి ముందస్తు పన్నులో భాగంగా రూ.8,70,378/- లను బుధవారం చెల్లించినట్లు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధికి తమ వంతు సహకారంలో పన్ను ముందస్తు చెల్లింపు చేశామన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా పన్ను చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్స్ మధు.పి. పవార్, సంతోష్ ఎం. పవార్, సిద్ధార్థ జె. పవార్, మహేశ్వర్ రావు, మునిసిపల్ అధికారి హరి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల టిడిపి ఇంచార్జ్ యస్.సి.వి నాయుడు సత్యవేడు నియోజకవర్గంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, జనసేన, బిజెపిల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాచరణ గురించి దిశా నిర్దేశం చేశారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెప్పించి ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు నిరుద్యోగ సమస్య తీరుస్తామని కాంగ్రెస్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి రమేష్ అన్నారు. కార్వేటినగరం మండలం కొల్లాగుంట పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర ఇస్తాం. రైతులకు రుణమాఫీ రెండు లక్షలు, ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తారు. ఉచిత విద్య యూకేజీ నుండి పీజీ వరకు, ఉపాధి



కూలీలకు రోజు వారి 400 ఇస్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి మారుసాని గోవర్ధన్ రెడ్డి, గౌతమ్ రాజు, శివారెడ్డి ప్రభాకర్ రెడ్డి, యుగంధర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థ కృపా లక్ష్మి చెల్లెలు ఇందిరా ప్రియదర్శని అన్నారు. కార్వేటి నగరం మండలం డిఎం పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ మాటలన్నీ మోసపోతున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజల వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి కృష్ణ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, సర్పంచులు దనజయవర్మ వెంకటేష్, కందయ్య, విజిల్ రెడ్డి సుబ్రమణ్యం వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నేతాజీ నగర్ లో పిల్లలను చేర్పించాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటికి తిరిగారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులతో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందన్నారు అంతేకాకుండా అధునాతన పరికరాలు డిజిటల్ విద్య మధ్యాహ్న సమయంలో పౌష్టికాహారం అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు పిల్లలను ప్రభుత్వ బడులకే పంపించి బలోపేతం చేయాలని వారు కోరారు ప్రధానోపాధ్యాయుడు రమణయ్య ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, హరినాథ్, శంకరయ్య, రమేష్ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్న ప్రచారంలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ముత్యాలమ్మ జాతరలో పోతురాజు ముగ్గు కనువిందు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం ముత్యాలమ్మ జాతర రెండవ రోజు బుధవారం పోతురాజు ముగ్గులు వేసి భక్తులకు కనువిందు చేశారు. అన్నదాన కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వ ర స్వామి దేవస్థానం నాగేశ్వరరావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పడితులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండలం రాంబట్లపల్లెలో వెల సిన అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుం ట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మొదట అభయ ఆంజనేయస్వామి వారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహదేవరెడ్డి, గిరిరెడ్డి, బాలాజీరెడ్డి, మునిరెడ్డి, చంద్రనాయుడు, శ్రీను, ప్రతాప్, మహేష్, ధన, బాలు, శేఖర్, ఈశ్వరయ్య,రాము, లక్ష్మణ్, శరత్, మోతీష్, పరుశు రాం,హేమంత్, రాము, జనార్ధన్. రవి తదితరులు పాల్గొన్నారు.

# కట్టుకున్న వాడే కాలయముడు...

## భార్యను గొంతు నులిమి హత్య చేసిన కేసులో నిందితుడు అరెస్ట్

## కేసు దర్యాప్తు చేపట్టి వివరాలు వెల్లడించిన సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఎస్సై ప్రతాప్



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్ :** వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు పంచాయతీ సాధనవారి పాలెంలో ఏప్రిల్ 19వ తేదీన రాత్రి సమయంలో ఓ మహిళను అనుమానంతో ఆమె భర్త గొడవ పడే క్రమంలో భార్య గొంతు నులిమడంతో ఆమె స్పృహ తప్పి పడిపోగా,ఆమె తల్లిదండ్రులు గుర్తించి ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆమె 20 వ తేదీ మృతి చెందిన విషయమై బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సీఐ,ఎస్సై ప్రతాప్ సహకారంతో,ఈరోజు అనగా బుధవారం బీఎన్ కండ్రిగ,సూళ్లూరుపేట రహదారి మార్గంలో సాధనవారిపాలెం బస్టాప్ వద్ద నిరీక్షిస్తున్న నిందితున్ని రహస్య సమాచారం మేరకు సీఐ,ఎస్సై అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం నిందితుడని,రిమాండ్ కు పంపినట్టు సీఐ తెలిపారు.

# సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలు అవాస్తవం

## నోడ్యూ సర్టిఫికెట్లు పెండింగ్లో లేవు

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇచ్చే నో ప్రాపర్టీ, నోడ్యూ సర్టిఫికెట్లు ఓ వర్గానికి ఇవ్వడం లేదని సోషల్ మీడియాలో ఓ వ్యక్తి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి నో డ్యూ సర్టిఫికెట్ల కోసం మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ 24 గంటల్లో సర్టిఫికెట్స్ జారీ చేయడం జరుగుతోంది. సోషల్ మీడియాలో ఆరోపించినట్లు నోడ్యూ సర్టిఫికెట్ వారం రోజులుగా తిరుగుతున్నా ఇవ్వలేదు అనడం పూర్తిగా అవాస్తవం. నిరాధారమైన ఆరోపణ. వాస్తవానికి నో డ్యూ సర్టిఫికెట్స్ సహాయ కమిషనర్ వారు జారీ చేస్తున్నారు. ఇందులో కమిషనర్ సంతకం అవసరం లేదన్న విషయాన్ని గుర్తించాలి. వాస్తవాలను వక్రీకరిస్తూ నగరపాలక సంస్థ అధికారులపై దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని , చిత్తూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ సహాయ కమిషనరు జి. రామకృష్ణుడు అన్నారు.

# బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక

## - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం పోలూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బిసి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి సి లను మున్సిపల్ చైర్మన్ చేసిన ఘనత గోపాలన్న కే దక్కిందని రాబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో బి సి లకు ఉన్నత పదవులు గౌరవం ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను ప్రజలలోకి తీసుకెళ్ళడానికి చేపట్టిన జయహో బిసి కార్యక్రమం ఈరోజు క్లస్టర్ -4 పరిధిలో గాండ్ల వీధిలో నిర్వహించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వ అరాచక చర్యలకు బలైన బిసి వర్గాలకు అండగా నిలబడటానికి తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే బిసి రక్షణ చట్టం తీసుకొస్తామని బిసి డిక్లరేషన్ ద్వారా మన చంద్రన్న హామీ ఇచ్చారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మన గాండ్ల, తెలికుల కుటుంబ సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కొరకు నూనె తయారీలో ఉపయోగించే యంత్రాలకు సబ్సిడీ, దేవాలయాలలో వినియోగించే నూనె కాంట్రాక్టులు మరియు నూనెల అమ్మకానికి ప్రత్యేకంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. అత్యంత వెనుకబడిన కులాల (ఎంబిసి) జాబితాలో వన్నెకుల క్షత్రియ కులాన్ని చేర్చడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందనే విషయాన్ని బిసి డిక్లరేషన్ ద్వారా చంద్రబాబు ప్రకటించారని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి పట్టణ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, దసరాధచారి, మిన్నల్ రవి, అనిత, ఉమేష్ రావు, మునికృష్ణ, హరిబాబు, దొరరాజ్ రెడ్డి,కుమార్, వేలు, ఆనంద్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో తీవ్ర ఉత్కంఠ..

(మొదటిపేజీ తరువాయి...)
నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ ర్యాలీ చంద్రగిరి నాగలమ్మ గురించి తిరుపతి ఆర్టీవో ఆఫీస్ వరకు నిర్వహించేందుకు రెండు రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే అధికారుల పెద్దల సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెంకట మణి ప్రసాద్ అనే నాని ర్యాలీలు స్వల్ప మార్పులు చేశారు. దీంతో అధికారులు ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. చంద్రగిరి నాగాలమ్మ సర్కిల్ నుంచి ప్రారంభం కావాల్సిన ర్యాలీని తిరుపతి రూరల్ మండలం అగ్రహారం సర్కిల్ నుంచి ప్రారంభం అయ్యే విధంగా టిడిపి మార్పులు చేసుకోవడంతో కొంతవరకు సమస్య తగ్గింది. భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ జన సమీకరణ చేస్తోంది. ఇదిలా ఉండగా. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడా చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి భారీ ఎత్తున నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చంద్రగిరి నాగలమ్మ మలుపు నుంచి ర్యాలీగా తిరుపతి ఆర్ డి ఓ ఆఫీస్ కు చేరుకుంటారు. నామినేషన్ సందర్భంగా పలువురు మద్యం సేవించే అవకాశం ఉంది. మద్యం సేవించేవారు గొడవలు కూడా పడే అవకాశం లేకపోలేదు. దీంతో ఏమి జరుగుతుందో ఏమో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు ఎన్నికల అధికారులు దీనికి సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇరువురు అభ్యర్థులు నామినేషన్ సందర్భంగా ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని రకమైన ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే అధికారులు ఎంతవరకు ఏర్పాట్లు చేశారని విషయం తెలియ రాలేదు. తిరుపతి ఆర్ డి ఓ నియోజకవర్గ ఎన్నికల అధికారి రిశాంత్ రెడ్డి ఏర్పాట్లపై అధికారులకు ఒక సూచనలు చేసినట్లు సమాచారం.ఇరు పార్టీలఅభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి.

# బిజెపి వస్తే..భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుంది!

**-ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీలకు రిజర్వేషన్ల రద్దవుతాయి.**

**-బిజెపి,ఆర్ఎస్ఎస్ కుట్రల పట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**తిరుపతి అర్బన్ మేజర్‌న్యూస్:** దేశంలో తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగ సహితం మార్చేసి తమ సొంత రాజ్యాంగాన్ని రాసుకుంటుందని అలాంటి పార్టీని ఎట్టి పరిస్థితిలో అధికారంలోకి రాకుండా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గాలి వీధి,నెహ్రూ వీధి, దాసరి మఠం,యాదవ వీధి, సత్యనారాయణపురం, ఉప్పొంగి హరిజనవాడ తదితర ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ఏమైపోతుందోనన్న ఆందోళన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు. కేజ్రీవాల్ అరెస్టుతో బిజెపి పతనం ప్రారంభమైందని, బిజెపి ప్రతిపక్ష స్థానానికి పరిమితమవుతుంది. యాక్షన్ లో మోడీ ఘనుడు.అక్కినేని నాగేశ్వరరావు, ఎన్.టి.రామారావులు కూడా మోడీ యాక్షన్ లో సరిపోరని ఎద్దేవా చేశారు. మేకప్ లేనిదే మోడీ బయటకు రాడు. ఆయన మేకప్ ఖర్చు రోజుకు 20 వేల రూపాయలని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టిడిపి,వైసిపి మోడీ,అమిత్ షా జోబిలోకి వెళ్లిపోయాయి. రాబోయే పదిహేను రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. కావున ఆంధ్రప్రదేశ్ ప్రజలు, దేశ ప్రజలు విజ్ఞతతో,వివేకంతో, ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే రైతులతో రెండు లక్షల రుణమాఫీ, రైతుల పండించే పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేస్తామన్నారు. ప్రతి నిరుపేద మహిళలకు ఉచితంగా సంవత్సరానికి లక్ష రూపాయలతో పాటు ఇంటర్,డిగ్రీ చదివే విద్యార్థులకు 30 వేల రూపాయలు,పీజీ విద్యార్థులకు 40,000 స్కాలర్షిప్పులు, ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, శాంతి యాదవ్,తేజోవతి, ముని శోభ,వెంకటేష్ గౌడ్, కడియాల భానుప్రకాష్, షేక్ జావేద్,భాస్కర్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అభినయ్ ను ఆశీర్వదించండి

## ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



తిరుపతి మేజర్ న్యూస్: ప్రజలకు అభివృద్ధికి అండగా నిలుస్తూ సంక్షేమాన్ని అందిస్తున్న అభివృద్ధి ప్రదాత తిరుపతి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే భూమన కోరారు. అభినయ్ గెలుపే లక్ష్యంగా నగరంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయం 36వ డివిజన్ కార్పొరేటర్ కుడితి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 36, 37, 60 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమన హాజరై ఇంటింటా కరపకాల్లో పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, ఖాదర్ భాషా, కొత్తప్ప ద్వారకనాథ్, ఎన్ వీ సురేష్, నైనారు మధుబాల, మల్లం రవిచంద్రా రెడ్డి, ఫరీద్, గౌస్ భాషా, చెరుకుల వెంకటేష్, చెరుకుల కిశోర్, బండ్ల చంద్ర శేఖర్ రాయల్, సత్యా, కార్తీక్, సులేమా, శేఖర్ యాదవ్, అముదాల విజయ్, విజయలక్ష్మి, రాసర్ల భాస్కర్ రాయల్, నారాయణ, తంబి, అరుణ, అజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్పొరేటర్ పొన్నాల చంద్ర ఆధ్వర్యంలో 28 వడివిజన్ 62, 63, 64, 65, 66 పోలింగ్ బూత్ ల పరిధిలో భూమన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమన అభినయ్ కి ఓట్లు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించు కుంటామని స్థానికులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జక్కా శరత్, శివాచ్చారి, ఓమ్ ప్రకాష్, అయ్యప్ప, ఉదయగిరి భాస్కర్, చింతల శ్రీధర్ రెడ్డి, సురేష్ రాయల్, అనూషా, విజయలక్ష్మి పాల్గొన్నారు. 17వ డివిజన్, 158, 159 పోలింగ్ బూత్ ల పరిధిలో నాయకుడు తాళ్లూరు ప్రసాద్ ఆధ్వర్యంలో భూమన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమన అభినయ్, గురుమూర్తికే ఓట్లు వేస్తామని ప్రజలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎస్ కే బాబు, నాయకులు హరికృష్ణ యాదవ్, చేజెర్ల మురళి, ఉదయగిరి రమేష్, నల్లాని బాబు, కడపగుంట అమరనాధ రెడ్డి, ఉమాపతి, హెచ్ కే రెడ్డి, మొగరాల శివ, పల్లవి, మురుగేష్, విజయ గాంధీ పాల్గొన్నారు. అలాగే బుధవారం సాయంత్రం 18వ డివిజన్ ఎం ఆర్ పల్లిలో కార్పొరేటర్ సిద్ధ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని భూమన కరుణాకర్ రెడ్డి నిర్వహించారు. తిరుపతిని ఆదర్శనగరంగా తీర్చిదిద్దిన భూమన అభినయ్ కే తాము ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి నరహరి రెడ్డి, పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, మాకం చంద్రయ్య, జీవరత్నం ముదిరాజ్, అనిల్ రాయల్, మధు, కంకణాల రమేష్ నాయుడు, పవన్, సుధాకర్, చంద్ర, కొత్తపల్లి దాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామకృష్ణ నామినేషన్



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు..ఎటువంటి ఆర్భాటం లేకుండా ఆర్డిఓ కార్యాలయంకు చేరుకొని రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ పార్టీ అయినటువంటి కాంగ్రెస్ లో నాకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.. జాతీయస్థాయి రాజకీయాలకు కేంద్రంగా ఉన్న గూడూరు నుంచి పోటీ చేసే అవకాశం కల్పించిన వైయస్ షర్మిల కు ధన్యవాదాలు తెలియజేశారు..గూడూరు నియోజకవర్గం లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు.ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న త్రాగునీటి ఎద్దడి పై దృష్టి సారిస్తానని అన్నారు. గత పాలకులు గూడూరు నియోజకవర్గం అభివృద్ధిని మరిచారని జరగబోవు ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు నామినేషన్ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పుతో కుప్పం కంచుకోట బద్దలవ్వాలి

**- కుప్పంలో వైసిపి భారీ ర్యాలీ**

**- చిల్లర రాజకీయాలు మానుకోండి: కె.ఆర్.జె భరత్**

**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రజా తీర్పుతో కుప్పం కంచుకోట బద్దలవ్వాలని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు.కుప్పం పట్టణం బుధవారం జనసంద్రంగా మారింది వైసిపి కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ జె భరత్ నామినేషన్ సందర్భంగా వేలాదిమంది వైసీపీ శ్రేణులు కుప్పం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. కుప్పం బైపాస్ రోడ్డు లోని వైసీపీ కార్యాలయం



నుండి బుధవారం మధ్యాహ్నం వేలాది వైసీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ భరత్ నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వచ్చారు. మంత్రిపదిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు,పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడతదితర నేతలతో కలిసి భరత్ ర్యాలీ నిర్వహించారు.కుప్పం పట్టణంలో బుధవారం వైసిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. కుప్పం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా భరత్ నామినేషన్ దాఖలు సందర్భంగా చెరువుకట్ట నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కుప్పం మున్సిపాలిటీతో పాటు నాలుగు మండలాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ పాల్గొన్నారు.ఇతర రాష్ట్రాల నుండి జనాన్ని తీసుకువచ్చి ర్యాలీలో పాల్గొనాల్సిన అవసరం తమకు లేదని ఎమ్మెల్సీ భరత్ బుధవారం స్పష్టం చేశారు. తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టమని అన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. తమ వెంట కుప్పం ప్రజలు, వైసిపి సైనికులు ఉన్నారని తెలిపారు.

# త్వరలో జనసేనలోకి అన్నా..!

**- పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం**
**- బీబీసీ నాయకుడిగా ఆరని ప్రచారంలో పాల్గొన్న అన్నా**



**తిరుపతి మంగళం మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీలోకి త్వరలో బీసీ నాయకుడు అన్నా రామచంద్ర యాదవ్ చేరే అవకాశం కనిపిస్తుంది. కొద్ది రోజుల క్రితం అన్నా రామచంద్ర యాదవ్ వైసీపీకి రాజీనామా చేసిన విషయం అందరికి విధితమే. అయితే తిరుపతి ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులు మంగళవారం తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీ నాయకుడిగా అన్నా రామచంద్ర యాదవ్ ఆయనతో పాటు ఇంటింటికి ప్రచారం చేసి ఆరణినీ గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైసీపీకి రాజీనామా చేసిన తర్వాత ఇప్పటివరకు ఆయన ఏ పార్టీలో చేరలేదు. ఆయన అనుచరులు నుండి వచ్చిన సమాచారం మేరకు త్వరలో అన్న రామచంద్ర యాదవ్ జనసేన పార్టీలోకి ప్రధానంగా ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో అన్నా రామచంద్ర యాదవ్ చేరే అవకాశం కనిపిస్తుంది. అయితే తిరుపతి ఉమ్మడి జనసేన అభ్యర్థిగా ఆరని శ్రీనివాసులకు నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. అయితే టిడిపి నేతలు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు మహిళ నేతలు ప్రతి ఒక్కరు ప్రధానంగా బీసీలు కలిసికట్టుగా సైనికుల్లా పనిచేస్తే ఆరణి శ్రీనివాసులు గెలుపు తధ్యమని చెప్పడం కోస మెరుపు.

## రెవెన్యూ అధికారులు తుతూ మంత్రం చర్యలు!

**- ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు - సగం తీశారు.. సగం వదిలేసారు**



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని తల్వాయిపాడు గ్రామ పంచాయతీకి చెందిన రెవిన్యూ అధికారులు తుతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తల్వాయిపాడు గ్రామం నందు టాఫె షో రూమ్ వెనుక భాగమున వున్న స్వర్ణమిఖి నది తీరమున ఉన్న సర్వే 74 లో ఉన్న 19 సెంట్ల ప్రభుత్వ భూమిని నాయుడుపేట పట్టణానికి చెందిన ఓ టీడీపి రియల్టర్ ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టాడాలు కట్టడంతో గ్రామస్తులు గతంలో కలెక్టర్ కు ఎన్నో సార్లు ఫిర్యాదు చేశారు.స్థానిక తహసీల్దార్ ఆర్.వి.ఎస్.వి ప్రసాద్ రావు ఆదేశాలు మేరకు అధికారులు గతంలో ప్రభుత్వ భూమిని గాడి కొట్టించి వేరు చేశారు కాని, అక్రమంగా కట్టి ఉన్న ప్రహరీ గోడను ఇప్పటికి తొలగించలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకోక పోతే ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని గ్రామస్తులు తెలిపారు.

## టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం



**కోట, మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలంతా విసుగు చెందారని తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామంలో రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ను తిరుపతి ఎంపీ అభ్యర్థిగా వెలగపల్లి వరప్రసాదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కి ఓటు వేయాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రౌడీ రాజ్యం నడిచిందని సహజ వనరులు, భూఆక్రమణలు, ఇసుక దోపిడీ, గ్రావెల్ మాఫియాలతో నియోజకవర్గాన్ని గుల్ల చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకుంటే నియోజకవర్గాన్ని అన్ని విధాల ఆదర్శంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగ కార్యనిర్వహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి ,ఎరటపల్లి వసంత కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, కొత్తపాలెం ఎంపీటీసీ నారాయణ, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉచ్చూరు రవీందర్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, బీసీ నాయకులు తీగల సురేష్ బాబు, ప్రముఖ విద్యావంతులునారాయణస్వామి,కందల బాలకృష్ణ యాదవ్, షం సుద్దీన్ ,దార సురేష్ తల్లం శ్రీనివాసులు, బాబు, సురేంద్రబాబు,మిజూరు శ్రీనివాసులు, కృష్ణపట్నం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.6.45 లక్షల నగదు స్వాధీనం...

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలం బలిజ కండ్రిగ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా 6.45 లక్షల నగదును ఎన్నికల నిఘా టీం బుధవారం రాత్రి శ్రీ చేసినట్లు తాసిల్దార్ రవి తెలిపారు. నగదు స్వాధీనం చేసుకుని నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సీట్ చేసినట్లు వారు తెలిపారు.

# చంద్రగిరిలో వైసీపీకి బిగ్ షాక్...

## టీడీపీలో చేరిన పరమాల గోపి, బాదూరు ఎల్లయ్య



**చంద్రగిరి మేజర్ న్యూస్ :** చంద్రగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. ఒకరి వెంట మరొకరు ఆ పార్టీని వీడుతున్నారు. బుధవారం తిరుపతి రూరల్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తొండవాడ పంచాయతీ, గోపాలపురం కు చెందిన వైసీపీ వార్డు మెంబర్, యానాది సంక్షేమ సంఘాల మహాకూటమి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరమాల గోపి, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బాదూరు ఎల్లయ్య తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో పాటు వెంకటంపేటకు చెందిన మాజీ వైస్ సర్పంచ్ చంద్రయ్య, లింగేశ్వర్, మణి, కళ్యాణ్, సుందరం, హరి, రామ్మూర్తి, బాలకృష్ణ, చంగల్ రాయులు, కరుణ తదితరులు సైకిల్ ఎక్కేశారు. మంచి పాలన కోసం, చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం పులివర్తి నాని గెలిపించుకోవాలని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

**చిగురువాడ, ముండ్లపూడి వైసీపీ నేతలు జంప్ ...**

తిరుపతి రూరల్ మండలం చిగురువాడ, ముండ్లపూడి వైసీపీ నేతలు ఆ పార్టీ వీడారు. బుధవారం తిరుపతి రూరల్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తూరుకు చెందిన రాజేష్, ధర్మ, హేమచంద్, వెంకీ,



సుబ్బులతో పాటు ముండ్లపూడి మాజీ సర్పంచ్ కుప్పిరెడ్డి వారి అనుచరులు శంకర్, మౌనిష్, అజిత్, జ్యోతి, శరవణ, సంతోష్, మణి, హేమ, విఘ్నేష్, చిన్న, సునీల్, వేలు స్వామి, తిరుమల, గజేంద్ర, ఆనంద్, రోసి, ప్రకాష్, శేఖర్, రాజముని రెడ్డి, బాలాజీ, పురుషోత్తం, నాగరాజు, విజయ్ తదితరులు ఉన్నారు. ఆయా పంచాయితీ పరిధిలోని బూత్ లలో పులివర్తి నానికి మెజారిటీ తీసుకువస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

**ఎమ్మెల్యే స్వగ్రామం తుమ్మలగుంటలో వైసీపీకి షాక్...**

ఎమ్మెల్యే స్వగ్రామం తుమ్మలగుంటలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. వైసీపీకి చెందిన 2వ వార్డు మెంబర్ జి.రాధా రాయల్, జి.సుబ్రమణ్యం రాయల్, సాయితేజ రాయల్ లు సైకిల్ ఎక్కేశారు. బుధవారం తిరుపతి రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో మండల నాయకులు ఈశ్వర్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన తుమ్మలగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి, డి.కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరూ కలిసి కట్టుగా పులివర్తి నానిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ నాయకులు కె.శ్రీనివాసులు, ఓ.కేశవులుశెట్టి, బి.తులసీరామి రెడ్డి, కె.రేవంత్ రెడ్డి, పి.భరత్ కుమార్ రెడ్డి, కె.భాస్కర్ రెడ్డి, యం.అయ్యప్ప, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

# 28న శ్రీకన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయ భూమి పూజ

**- ఆలయంలో 102 అడుగుల కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట**
**-గర్భాలయంలో అమ్మవారి స్వర్ణ విగ్రహం ఏర్పాటు**
**-కన్యకా పరమేశ్వరి మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణ శెట్టి**



అమ్మవారి ఆలయ భూమి పూజ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, సంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మకర్తల పాలక మండలి సంయుక్త అధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఉదయం 8.57 నుంచి 11.09 గంటల వరకు ఎంఆర్ పల్లి సర్కిల్ ధ సీతమ్మనగర్ లో అమ్మవారి ఆలయ నిర్మాణంతో పాటు వివిధ కార్యక్రమాలకు భూమి పూజ చేపడుతున్నట్లు మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణ శెట్టి తెలిపారు. బుధవారం సాయంత్రం కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వన అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆలయ భూమి పూజ ఆహ్వాన పత్రికలను ఆయన పాలక మండలి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 1926 ఏప్రిల్ 4వ తేదీన సంగులూర సీతమ్మ, కుప్పం రామస్వామి దంపతులు తిరుపతి మహానగరంలోని అర్యవైశ్యుల సంక్షేమం కోసం సుమారు 45.50 ఒక ఎకరాల భూమిని వీలునామా ద్వారా అప్పగించడం జరిగిందన్నారు. ఎం ఆర్ పల్లి సర్వేనెంబర్ 296, 908లోనున్న ఈ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు కొత్త వీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ ధర్మకర్తల మండలికి మాత్రమే ఉంటుందని సంగులూరు సీతమ్మ వీలునామాలో పేర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలంలో అమ్మవారి ఆలయంతో పాటు 102 అడుగుల శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పంచలోక విగ్రహం, గర్భాలయంలో అమ్మవారి స్వర్ణ విగ్రహంతో పాటు వసతి గృహం, పేదలకు ఉచిత విద్యకై విద్యాసంస్థ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. పాలక మండలి కార్యదర్శి దండుకుర్తి నరసింహులు మాట్లాడుతూ సీతమ్మనగర్ లో ఎంతో మహెూన్నత లక్ష్యంతో చేపడుతున్న అమ్మవారి ఆలయ నిర్మాణ వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజలో ఆర్యవైశ్యులందరూ భాగస్వాములై పంగులూరి సీతమ్మ ఆశయాల సాధనకు సహకారం అందించాలని కోరారు. అలాగే కొత్తవీధిలో వెలసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహెూత్సవాన్ని మే 18వ తేదీన అత్యంత వైభవంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 17న శ్రీవాసవి ఉమెన్స్ అసోసియేషన్ వారిచే వ్రత పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు, 18న ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారి జన్మదినోత్సవం వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇదే రోజు రాత్రి పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు వేడుక అత్యంత వైభవంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అమ్మవారి జన్మదినోత్సవంలో ఆర్యవైశ్యలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో పాలక మండలి కోశాధికారి శిరీషమంజునాథ్, నామా వరదరాజులు, కోటా రవి చంద్రశేఖర్, కొండూరి మహేష్, పొట్టి లక్ష్మణ్, రాణెమ్మ, సాయిప్రకాష్, రాజ్కుమార్, గంటుటూరి శ్రీ రమేష్, రామ్మూర్తి, శ్రీధర్, సురేష్, హిమకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో కృపా లక్ష్మికి అపూర్వ ఆదరణ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బుధవారం మండలంలో పాత గుంట సచివాలయం పరిధిలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కృపాలక్ష్మి విజయానికి పాటు పడతామని మహిళలు అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి తమ విజయానికి కృషి చేయాలని ఓటర్లను కృపా లక్ష్మి అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, గృహ సారుదుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, వైస్ ఎంపీపీ జిగిని విజయ ముని కృష్ణారెడ్డి, పాత గుంట సర్పంచ్ భువనేశ్వరి, వెదురుకుప్పం ఎంపీటీసీ రాధికా పురంధర్ రెడ్డి, బొమ్మేపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య నాయకులు బొజ్జా రెడ్డి, రామయ్య, బండి రోసి రెడ్డి, గోవిందు, రామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నుండి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలం వెందోడు పంచాయతీ చెందిన 50 వైసిపి కుటుంబాలు బుధవారం మాజీ ఎమ్మెల్యే టీడీపీ కండువా కప్పుకొని పార్టీలోకి తీసుకోవడం జరిగింది.వెందోడు గ్రామం నుండి ముచ్చకాయల నడిపి చెంచయ్య,పేరుబోయిన శ్రీనివాసులు, వార్డు మెంబర్ పేరుబోయిన సర్వేష్, శ్రీధర్, దాసరి వంశీ కృష్ణ, ప్రభాకర్, శీనయ్య, రామచంద్రయ్య,సురేంద్ర, రమణయ్య, సురేష్, వినోద్, పవన్ కుమార్, శ్రీనాద్, ఉదయ్,సాయి తదితరులను కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దుద్దా రాఘవ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ సర్పంచ్ రాధాయ్య, మాజీ ఎంపీటీ భాస్కర్, పిట్టి నాగరాజు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెలవల రామయ్యకు ఘనమైన నివాళ్లు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సూళ్లురుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సోదరుడు నెలవల రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా మండలంలోని తెలుగు తమ్ముళ్లు నాయుడుపేట లోని నెలవల సుబ్రహ్మణ్యం నివాసం వద్దకు చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, పేరం మధునాయుడు,దేవారెడ్డి నాగేందర్ రెడ్డి, శాఖమూరి సురేష్ నాయుడు,హరినాయుడు పాల్గొన్నారు.

## మామిడి తోటకి నిప్పు - పంట నష్టం



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో రెండు చోట్ల అగ్ని ప్రమాదాలు జరిగినాయి. అందులో తోటకూర పల్లి నందు ఎన్. కమలమ్మకు చెందిన మామిడి తోట అగ్ని ప్రమాదానికి గురైనది. మరియు రాయలపేట రోడ్డు నందు ఎస్. మునిస్వామి కు చెందిన మామిడి తోట కంచె రెండు ఎకరాలు అగ్ని ప్రమాదానికి గురైనది. ఈ రెండు ప్రమాదాలు కూడా మందుబాబులు మందు సేవించి ధూమపానం సేవించి ఆర్పకుండా పారవేసిన ముక్కల వలన అక్కడ పరిస్థితుల వల్ల జరిగినట్లుగా గుర్తించారు. ఈ రెండు ప్రమాదాలలో పదిహేను వేల రూపాయల వరకు నష్టం వాటిని ఉంటుందని అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు.

## అక్రమ మద్యం స్వాధీనం ..ఇద్దరు అరెస్ట్

**కోట, మేజర్ న్యూస్ :** కోట పట్టణ పరిధిలోని స్వర్ణముఖి చల్ల కాలువ వద్ద బుధవారం 15 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగబాబు తెలిపారు. నవీన్, ధనుష్ అనే ఇద్దరు యువకులు అక్రమ మద్యం బాటిళ్లను బెల్ట్ దుకాణానికి తరలిస్తుండగా పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

## ఎంసిఏ 2వ సెమిస్టర్ ఫలితాల్లో విజయం బిజనెస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంసిఏ 2వ సెమిస్టర్ యొక్క ఫలితాలను బుధవారం విడుదల చేసింది ఇందులో నగరానికి చెందిన విజయం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ జిపిఏ లు సాధించారని ఆ సంస్థ అధినేత డా. ఎం. తేజోమూర్తి తెలిపారు. జిపిఏ సాధించిన విద్యార్థులు కె.వి రమ్య 8.39 జి పి ఎ, ఏ జ్యోతిశ్వర్ 8.27 జి పి ఎ, ఎం. పూర్ణిమ 8.25 జి పి ఎ మార్కులు సాధించారని, పరీక్షలకు హాజరయిన వారిలో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఉ త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ డా. శైలజామూర్తి, ప్రిన్సిపల్ డా. కె. జయంత్, అధ్యాపకులు శ్రీనివాసన్, రఘురామ్, దినకర్, కవిత చంద్రమౌళిలు అభినందించారు.







ఎం.సి.ఏ 2వ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయం బిజనెస్ స్కూల్ విద్యార్థులు

# తాళమ్మ దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం

### నూతన కమిటీ చైర్మన్‌గా శ్రీనివాసులు గౌడ్



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు గ్రామదేవత శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు,పుర ప్రముఖుల సహకారంతో కృషి చేస్తామని ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన చిట్టెం శ్రీనివాసులు గౌడ్, కమిటీ సభ్యులు పేర్కొన్నారు.బుధవారం శ్రీ శ్రీ తాళమ్మ ఆలయం నూతన కమిటీ స్వీకారోత్సవ కార్యక్రమం వైభవంగా అలయంలో జరిగింది. తాళమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ అద్యక్షుడిగా చిట్టెం శ్రీనివాసులు గౌడ్, ఉపాద్యక్షుడిగా మూలం మస్తానయ్య,కార్యదర్శిగా మురళి, కోశాధికారిగా కమ్మిటి రఘురాం, జాయింట్ సెక్రటరీగా అన్నం మురళి, సభ్యులుగా చిరంజీవి,కోసూరు శ్రీనివాసులు, మూలం గిరి, ఉప్పల సిద్దయ్య, మారుబోయిన సుబ్బారావు, రావుల సుబ్బారావులు ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రమాణంస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు,గౌడ సంఘం నాయకులు వారిని పూలమాల లతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వైకాపా జిల్లా అదికార ప్రతినిది గౌడ సంఘం నాయకులు నాశిన నాగులు మాట్లాడుతూ.ఎంతో ఘన చరిత్ర కలిగిన పురాతన దేవాలయం ఈ తాళమ్మ అమ్మవారి దేవాలయమని తెలిపారు. గతం నుండి ఆలయాభివృద్ది ప్రజల సహకారంతో జరుగుతోందన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో గౌడ ప్రముఖులు నరమాల రమణయ్య, కమ్మిటి నాగరాజు, కుడుముల నాగేశ్వరరావు, జానా పద్మనాభయ్య తదితరులు విరివిగా పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఆదరించండి.. ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి ఆశీర్వదించండి...

**పెనుమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు ఆదరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెనుమూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పెనుమూరు మేజర్ పంచాయతీలో సమస్యగా నెలకొన్న బస్టాండ్ సమస్యను పరిష్కరించి కాంప్లెక్స్ నిర్మాణ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణ 50 పడకల ఆసుపత్రి, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, సచివాలయ నిర్మాణాలు నాడు నేడు పథకం ద్వారా లో బడుల రూపకల్పన వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పెనుమూరు పురవీధుల్లో వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేంద్ర రెడ్డి,మండల కన్వీనర్ విజయ కుమార్ రెడ్డి.మాజీ మండల అధ్యక్షుడు మహాసముద్రం సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, మండల బూత్ కన్వీనర్ లోకేష్ రెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, ఎస్సీ సెల్ దాము, రవి, మాజీ ఎంపీటీసీ గురుమూర్తి, జె సి ఎస్ సభ్యుడు హరికృష్ణ, ఈశ్వర్ రెడ్డి, పయని, గంధపుముని, బాలాజీ, గాండ్లమణి, దేవరాజు రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



**నాయుడుపేట మేజన్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలో శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం శ్రీరామ మందిరం వద్ద నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు నాయుడుపేట ఎ ఎం సి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనమర్లపూడి సురేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పెసల రమేష్ బాబు, పలువురు శ్రీరామ మందిరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంజీవన్నకు మద్దతుగా వైసిపి నేతలు ప్రచారం

**ఓజిలి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావిపాడు పంచాయతీలో గల లింగారెడ్డి పల్లె గ్రామంలో గడపగడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారని నిర్వహించారు. మే 13వ తేదీ జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దెల గురుమూర్తిను ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓజిలి మండల నాయకులు తెలిపారు లింగారెడ్డి పల్లె గ్రామంలో గడపగడపకు వెళ్లి ఐదేళ్ల ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో పేద ప్రజలకు జరిగే మంచిని తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. కరోనా వంటి మహమ్మారి పేదల ప్రాణాలను హరిస్తున్న సమయంలో నేనున్నానంటూ భరోసా కల్పించి మన మధ్యనే ఉంటూ ప్రాణాల సైతం లెక్కచేయకుండా సేవ చేసిన సంజీవ్ అన్నకు నిండు మనసుతో ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని వారు కోరారు. మనందరి కోసం ఒక్కడిలా పనిచేసే సంజీవనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తద్వారా మనల్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి



జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీందర్ రాజు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి కుందం సొసైటీ అధ్యక్షులు ఎద్దులరాజారాంరెడ్డి సీనియర్ నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు యల్లంరాజు ప్రసాద్ రాజు వైఎస్ఆర్ సిపి నాయకులు కొండూరు వెంకట సుబ్బరాజు కొండూరు వామన రాజు వుచ్చూరు హరినాథ్ రెడ్డి, పాకనటి ప్రవీణ సప్పిడి నాగభూషణం రెడ్డి,కుమార్ నాయుడు భాస్కర్ నాయుడు సురేష్ గోన శీను తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి(మేజర్ న్యూస్):** మండలం లోని కాగతి పంచాయతీ మర్రిమాకులపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) మండల నాయకులు ఈ సందర్భంగా ప్రతి ఇంటింకి వెళ్లి కరపత్రాలను ఇస్తూ, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ ఈసారి పుంగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నేతల మీదే బైండోవర్ కేసులు ఎందుకు...?

### -కొట్టే హేమంత్ రాయల్ డిమాండ్



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** తిరుపతి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల మీద పోలీసులు బైండ్ ఓవర్ కేసు నమోదు చేయడం పై టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ పోలీసుల తీరు పై తీవ్రంగా విరుచుకుపడ్డారు విద్యార్థి సమస్యల పై నిరుద్యోగ సమస్యల పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేసిన కేసుల్లో కూడా తనను ఎమ్మార్వో ఆఫీస్ లో బుధవారం బైండోవర్ చేయడాని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుపతిలో రౌడీయిజం చేసిన గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సప్లై చేస్తున్న భూ దందాలు చేస్తున్న వాళ్ల మీద ఎలాంటి కేసులు లేవు. తమలాంటి వారు విద్యార్థి సమస్యల మీద పోరాటం చేసే వాళ్ల మీదే పోలీసులు బైండ్ ఓవర్ చేస్తున్నారంటే ఇంకా పోలీసులు వైకాపా పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుంది.వైకాపా పార్టీ ఎన్ని కుట్రలు చేసిన తిరుపతిలో ఉమ్మడి కూటమి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సామాన్యుల పార్టీ తెలుగుదేశం పార్టీ : రిషిత రెడ్డి, సుధీర్ రెడ్డి గెలుపు లక్ష్యం : ఎంజీ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:** బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు కొరకు బుధవారం రేణిగుంట గ్రామ పంచాయతీ వేణుగోపాలపురం 16 వార్డులో పల్లం శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుమారు కుటుంబాలు వైసిపి పార్టీ వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బొజ్జలు సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదుగా అందరికీ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డికి పల్లం శ్రీనివాసులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పరిచయం చేస్తూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి తొలి మెట్టు అయ్యే ఆ విధంగా కృషి చేస్తామని శ్రీ కాళహస్తి నియోజక వర్గంలో బజ్జల సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే విధంగా శక్తి వంచలు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ రెడ్డి సంఘం అధ్యక్షులు, అమర్నాథ్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురవీధుల్లో ఊరేగిన హనుమాన్ సమేత లక్ష్మణ సీత కోదండ రామస్వామి



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటి నగరం పంచాయతీ బౌండు వీధిలో వెలసియున్న హనుమాన్ సమేత లక్ష్మణ సీత కోదండ రామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రాములవారికి పట్టాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రికి స్వామివారు తిరుచి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతు లు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దర్శించిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. ఉభయ దాతలుగా దేవేందర్ రెడ్డి, లలిత, లోకనాథం ,శోభ, శ్రీధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీడి నెల్లూరుకు తొమ్మిది మంది అభ్యర్థులు 12 నామినేషన్లు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆరవ రోజు గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి 9 మంది అభ్యర్థులు 12 నామినేషన్లను దాఖలా చేసినట్లు ఆర్వో వెంకట శివ తెలిపారు. బహుజన సమాజ్వాది పార్టీ తరపున భాస్కర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున జయప్రకాష్ రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా పద్మనాభం రెండు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ తరపున శేఖర్, టిడిపి పార్టీ తరపున నీడి రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా మధు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా కరుణశ్రీ, టిడిపి తరపున రవికుమార్, టిడిపి తరపున థామస్ నామినేషన్లను దాఖలా చేసినట్లు ఆర్వో తెలిపారు

# అఖండ మెజారిటీతో మీరు గెలుస్తారు!

### -కొల్లు రవీంద్రకు రుద్రకోటి సదాశివం జోస్యం

**తిరుపతి (అర్బన్), మేజర్ న్యూస్:** మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుస్తావని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు, మాజీమంత్రి, టిడిపి పొలిట బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్రకు టిడిపి తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం జోస్యం చెప్పారు. బుధవారం మచిలీపట్నంలో ఎన్డీఏ కూటమి తరపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి ముందు కొల్లు రవీంద్ర స్థానిక పాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా



కలిసిన రుద్రకోటి సదాశివం రవీంద్రను శాలువాతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రుద్రకోటి సదాశివ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, అలాగే మచిలీపట్నం నుండి అత్యధిక మెజారిటీతో కొల్లు రవీంద్ర ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమని స్పష్టం చేశారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

### - వైసిపి మహిళా నేత బియ్యపు వాణి రెడ్డి

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా



కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి మండల ఇంచార్జి ఉన్నాం వాసుదేవ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ నిర్మలమ్మ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, సునీల్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి, హరినాధ రెడ్డి, నరసింహారెడ్డి, చైతన్య రెడ్డి, రాధారెడ్డి, బలరాం రెడ్డి, రామయ్యజ్ ప్రభాకర్ రెడ్డి, బి రమేష్ రెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, శేఖర్, రమణయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి కాపిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మణి నాయుడు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణా రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, వీరాస్వామి, శ్రీరాములు రెడ్డి, భాస్కర్, సుబ్రహ్మణ్యం, రమేష్ గంగాధరం, నరసింహనాయుడు, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్యజ్ భాస్కర్ రెడ్డి, శ్రీనుజ్ భూలక్ష్మి, సురేష్, సునీత, తిరుపాల్, రాజేంద్ర, జగదీశ్ రెడ్డి, వెంకటేష్ వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం



**పలమనేరు, మేజర్ న్యూస్ :** బివిఎం శివశంకర్ నామినేషన్ వేయడానికి ముందు ఎద్దుల చెరువు కట్ట పై ఉన్న ఓం శక్తి దేవాలయం లో భార్య భర్తలు ఇద్దరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మదనపల్లె రోడ్డు లోని గుండుబాయి వద్ద ఉన్న గంగరాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బజారు మీదుగా వేలాది మంది కార్యకర్తలతోర్యాలీ సాగింది. జిలాని సర్కుల వద్దఆయన అభిమానులు క్రేన్ సహాయముతో భారీ పూలమాలలు వేశారు. అనంతరం ఎం.బి. టీ రోడ్డు గుండా వచ్చిఏటీఎం సర్కుల్ వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఈసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 40 వేల మెజారిటీతో గెలుస్తుందని తెలిపారు. అదేవిధంగా ఏ సమస్యలను ఎమ్మెల్యే పట్టించుకోవడంలేద నివిమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే త్రాగునీటి సమస్య రోడ్లుడ్రైనేజీ, ఆసుపత్రులు పెద్ద చెరువు ఆధునీకరణ వంటివి చేపట్టడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం తమ లక్ష్యం అన్నారు. బివిఎం శివశంకర్ ను గెలిపించుకుంటారాఅని అడిగారు. ఈ ప్రాంత సమస్యలు తీరాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ నాయకుడునువ్వే అంటూ బి.వి.ఎం శివశంకర్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి మనోజ్ రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ టీ.ఎస్ ఖాదర్ భాష, ఫై రోజ్, దొరస్వామి,సుధాకర్, మణి,నాగరాజ్,సిరాజ్, సిపిఐ నాయకులు సుబ్రహ్మణ్యం, మంజునాథ్, సిపిఎం నాయకులు ఓబుల్ రాజు, భువనేశ్వరి, గిరిధర్ గుప్తా, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### సంక్షేమాభివృద్ధి కోసం

# జగనన్నను గెలిపిద్దాం

### మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రమణయ్య

**సోమల, మేజర్‌న్యూస్:** సంక్షేమాభివృద్ధి కోసం జగనన్నను మరోకసారి గెలిపించుకుందాం అని సోమల మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ ఎంపీటీసీ రమణయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సాకలివీధి,బజారు వీధి,కొత్తపేట వీధులలో పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ





పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధికూర్చినట్లు తెలిపారు.మే 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి పెద్దిరెడ్డన్నని,మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అని ఓటర్లను అభ్యర్థించారు.పొదలగుంటపల్లె వడ్డిపల్లెలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,సర్పంచ్ జయరాం, పేటూరులో ఎంపీటీసీ సర్వేశ్వరి,నేతలు వేణుగోపాల్ రెడ్డి,శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ప్రభాకర,మాజీ పీఏసీఎస్ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు,ఆటో యూనియన్ అధ్యక్షుడు మునిరాజ, ఐలా సూరి, ఇక్బాల్ బాషా, చెన్నరాయప్ప, చెన్నకేశవులు(కేసి), సాంబయ్య, వెంకటరమణ, పీఎల్ఆర్ రాజారెడ్డి,ఐలా రమణ, వసంతమ్మ, షేక్ బాషా, అడుసుపల్లె సురేంద్ర, షాహీద్, షావలీ, గన్నా శ్రీకాంత్, పురుషోత్తం, తాతమల్లయ్య, ఖాజావలీ, జుబేర్, ఆటో ప్రసాద్, ముబారక్, చక్రపాణీ, నక్కా నరసింహులు, ఖాదర్ బాషా, అగ్రహారం వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ ప్రక్రియకు ర్యాలీగా తరలి వెళ్తున్న చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్.

## నామినేషన్ దాఖలు చేసిన
# చిత్తూరు టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

**ఎన్డీఏ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియకు భారీగా తరలివచ్చిన ప్రజలు**
**ఏడు అసెంబ్లీలు, పార్లమెంట్ అత్యధిక మెజార్టీతో గెలుస్తాం**
**చంద్రబాబు చరిష్మా, లోకేష్ బాబు పాదయాత్ర, కూటమి కలయికతో టిడిపి గ్రాఫ్ పెరిగింది**
**ప్రభుత్వ వ్యతిరేకతతో మెజార్టీలు భారీగా పెరుగుతాయి**
**చిత్తూరు పార్లమెంట్ స్టార్ క్యాంపెనర్లుగా బాలకృష్ణ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వస్తారు**
**ఇప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి భారీ మెజార్టీతో గెలుస్తుంది.. జీడి నెల్లూరు గెలిచి రికార్డు తిరగరాస్తం**
**విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్టేట్, సెంట్రల్ యూనివర్సిటీల ఏర్పాటుకు కృషి చేస్తాం**
**ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్: చిత్తూరు పార్లమెంటు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ రావు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి షణ్ముఖరావుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.అంతకుముందు టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చిత్తూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీగా తరలివచ్చిన జన సందోహంతో కలిసి ర్యాలీగా నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలానికి చేరుకున్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి ఐదుగురు అసెంబ్లీ అభ్యర్థులతో కలిసి నామినేషన్ వేశామమన్నారు. ఎక్కడ నామినేషన్ వేయడానికి వెళ్లిన ప్రజల ముప్పై ఐదు వేల నుంచి 40 వేల మంది హాజరవుతున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూస్తే ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడు అసెంబ్లీలు, పార్లమెంటు గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామన్నారు. స్టార్ క్యాంపెనర్లు వస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ... నందమూరి బాలకృష్ణ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ స్టార్ క్యాంపెనర్లుగా ప్రచారానికి వస్తారన్నారు. 1981-83 లో బాలకృష్ణ తను కలిసి చదువుకున్నామని చిత్తూరు ఎన్నికల ప్రచారానికి రావాలి ఆహ్వానించగా కచ్చితంగా వస్తానని బాలయ్య హామీ ఇచ్చారని దగ్గుమళ్ళ తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి గెలుస్తుందన్నారు. ప్రచారానికి ఇంకా చాలా రోజులు ఉన్నాయని ఈ రోజులు మెజార్టీ పెంచుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. ఏడు అసెంబ్లీ అభ్యర్థులు వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారన్నారు. యూనిట్ ఇన్చార్జి, క్లస్టర్ ఇంచార్జి, బూత్ కన్వీనర్లతో సమన్వయం చేసుకుంటూ విజయం వైపు దూసుకుపోతున్నారన్నారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో గెలిచి చరిత్రను తిరగ రాస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్టేట్, సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి చిత్తూరు ను ఎడ్యుకేషనల్ హబ్బుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ మేయర్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నాయకులు బాలాజీ, చంద్రప్రకాష్, రిటైర్డ్ ఎస్పీ స్వామి, లతో పాటు బిజెపి జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల కేటాయించిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనే సౌకర్యం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్ నందు డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ,ఆర్ టి సి,బ్యాంక్స్,వివిధ శాఖల ఉద్యోగులు విభిన్న ప్రతిభావంతులు,85 సంవత్సరాలు పై బడిన వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.మే 13 న పిఓ, ఏ పి ఓ ,ఓపిఓ లకు పోలింగ్ రోజున వారు నిర్వహించే విధుల పై సంబంధిత ఆర్ ఓ లు ద్వారా మే 3న శిక్షణా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పిఓ,ఎపి ఓ ల,ఓ పిఓలకు ఫారం 12 ను ఇవ్వడం జరిగిందని,అదే విధంగా వివిధ శాఖల ఉద్యోగులు ఎన్నికల్లో విధుల నిర్వహిస్తున్న వారి పూర్తి వివరాలు సంబంధించి హెచ్ఓడిల నుండి తెప్పించుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా వాసులు చిత్తూరు జిల్లా లోనే పని చేసే ఉద్యోగులు ఇప్పటి కే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 పొందిన ఉద్యోగులకు మే 5 న సంబందితా ఆర్ ఓ ల పోస్టల్ బ్యాలెట్ వినియోగించడం జరుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలో పనిచేసే ఉద్యోగుల కు ఇతర జిల్లాలో ఓటు ఉంటే వారి నుండి ఫారం 12 డి తీసుకొని సంబందితా జిల్లాకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాల పైబడ్డ వారికి ఇంటి వద్ద నుండి ఓటు వేసే ప్రక్రియకు సంబంధించి ఈ నెల 21 నుండి బి ఎల్ ఓ ల ద్వారా ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. కొత్త ఓటర్ గా ఫారం 6 ను, మార్పులు, చేర్పులు కు ఫారం 8 ద్వారా నమోదు చేసుకున్న వారికి ఇంకా ఆరు వేల పై ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు ప్రింటింగ్ నుండి ఈ నెల 29 నాటి కల్లా రావడం జరుగుతుందని, వీటిని రెండు,మూడు రోజులలో స్పీడ్ పోస్ట్ ద్వారా సంబందితా ఓటర్లుకు పంపడం జరుగుతుందన్నారు. ఓటర్ స్లిపులు మే 1 నుండి 6 వ తేదీ వరకు బి యల్ఓల ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిపులు ఓటర్లకు అందజేయడం జరుగుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 9 రకాల గుర్తింపు కార్డులు, ఓటరు ఫొటో గుర్తింపు కార్డు ,ఆధార్,పాన్,రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్,కరెంట్ బిల్లు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఉపాధి హామీ కార్డు 9 రకాల కార్డులో ఏ దైన ఒక్కటీ తీసుకొని పోయి ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని తెలిపారు.పోలింగ్ కేంద్రం లోనికి మొబైల్ ఫోన్ తీసికెళ్లారాదని తెలిపారు.ఓటర్ కార్డుల కు సంబంధించి,మీ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంది,మీ పార్ట్ నెంబర్, సీరియల్ నెంబరు,ఓటరు కార్డు రాకుంటే వంటి వివరాల కోసం 1950 నెంబర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సెల్ నుండి ఉమాపతి, బిజెపి నుండి అట్లూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుండి పరదేశి, సిపిఎం పార్టీ నుండి గంగరాజు, వైఎస్ఆర్సిపి నుండి ఉదయ్ కుమార్, టిడిపి నుండి వి. సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులు అధికారులతో మాట్లాతున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఏపీ ఎన్జీవో తిరుపతి అధ్యక్షులు ఎస్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఈనెల 26 తేదీ లోపు ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది సంబంధిత ఎన్నికల అధికారికి ఫారం 12ను సమర్పించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ 100% పోలయ్యే విధంగా కృషిచేసి, ప్రజలందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. ఉద్యోగులందరూ ఏ



నియోజకవర్గంలో ఓటు ఉన్నగానీ విధులకు హాజరయ్యే నియోజకవర్గ ఫెల్లిసిటేషన్ సెంటర్లోనే ఓటు వేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్లు వేయడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్న ఫేల్సిటేషన్ సెంటర్లు, పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఫారం 12ను ఇవ్వటానికి ఎటువంటి సాంకేతిక మరే ఇతర ఇబ్బందులు ఉన్న ఎన్జీవో సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని ఉద్యోగులకు బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# భగవద్గీత ద్వారానే సమాజంలో సుఖశాంతులు

**- ఆశ్రమం ఉత్తర పీఠాధిపతి సంపూర్ణ నందగిరి స్వామి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** సమాజంలో సుఖశాంతులు వర్ధిల్లాలి అంటే ప్రతి ఒక్కరు భగవద్గీతలో పారాయణ చేయాలని అందులోని భావార్థాన్ని గ్రహించి తమ జీవితంలో పొందుపరచుకోవాలని సుఖ బ్రహ్మ ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి సంపూర్ణానంద గిరి స్వామి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సుఖ బ్రహ్మ ఆశ్రమంలో ఈనెల 22వ తారీకు నుంచి 26వ తారీకు వరకు సుఖ బ్రహ్మ ఆశ్రమ 74వ ఆశ్రమ వార్షికోత్సవ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఉదయం దీపారాధన గీతా పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామి సంపూర్ణానందగిరి స్వామితో జరిపిన ఇంటర్వ్యూలో ఆయన ప్రస్తుతం సమాజంలో అహింస అక్రమాలు అన్యాయాలు పెట్టి మీరు పోతున్నాయని వాటి నుంచి మానవులను పరిరక్షించుకోవాలంటే ధర్మ ప్రతిష్టాపన జరగాలని పిలుపునిచ్చారు. ప్రతి గృహస్థుడును తమ ఇంటిలో భగవద్గీతను తప్పక ఉంచుకోవాలని ప్రతిరోజు పఠనం చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వము భగవద్గీతను పాఠశాలలో ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టినప్పుడే సమాజంలో నీతివంతమైన విద్యా బోధన జరుగుతుందని తద్వారా సమాజం దేశం. సమాజంలో ఎన్నో ఆశ్రమాలు సంఘాలు తమ ఆశ్రమాల ద్వారా సంఘాల ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అయితే ఇది చాలదని ప్రభుత్వం దీనిపై పట్టు పట్టి విద్యా స్థాయినిచే చిన్నపిల్లలలో భౌగోళిక పట్ల ఆకర్షితులు చేయాలని తద్వారా వారు భారతదేశానికి మంచి పౌరులుగా తయారవుతారని ఆయన తల సందేశంలో పేర్కొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116